


# మనం

చిత్తూరు | తిరుపతి

మంగళవారం 15, జూలై 2025

4 పేజీలు




# పీ4 తో పేదరిక నిర్మూలన: ఎమ్మెల్యే నల్లారి కిషోర్





కలికిరి జూలై 14 మనం న్యూస్ :ప్రభుత్వ, ప్రజల భాగస్వామ్యంతో పేదరిక నిర్మూలన కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు %ూ% 4 సర్వే చేపట్టారని ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. అట్టడుగున ఉన్న 20% శాతం కుటుంబాలను గుర్తించి వారి ఆర్థిక స్థితిని మెరుగుపరచడం కుటుంబాల ఆర్థిక పరిస్థితి సామాజిక స్థితి మరియు అవసరాలను అంచనా వేయడం కూటమి ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. స్వర్ణాంధ్ర విజన్ 2047 నాటికి పేదరిక నిర్మూలన కోసం స్వర్ణాంధ్రప్రదేశ్ సాధించడమే లక్ష్యంగా అడుగులు వేస్తున్నట్లు వివరించారు. కలికిరి పట్టణంలోని హేమాచారి కళ్యాణ మండపంలో నియోజకవర్గ స్థాయిలో తహసీల్దార్ లు పలు శాఖల అధికారులు నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలతో ఆయన అవగాహన కార్యక్రమాన్ని సోమవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పీ 4 విధానం ద్వారా అట్టడుగున ఉన్న 20 శాతం మందికి మేలు జరుగుతుందని, ప్రభుత్వ, ప్రైవేటు ప్రజలు భాగస్వాములై పేదరిక నిర్మూలన కోసం పనిచేయాల్సి ఉంటుందని సంపద స్థితిలో ఉన్న వారిలో 10% శాతం మంది అట్టడుగున ఉన్న వారిలో 20% శాతం మంది పేదలకు దత్తత తీసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. పీ4 ద్వారా ఆర్థిక అసమానతలు రూపుమాపవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తహసీల్దారులు, విద్యుత్ అధికారులు, సచివాలయ సిబ్బంది, పలు శాఖల ఉన్నతాధికారులు ప్రజా ప్రతినిధులు నాయకులు కూటమి కార్యకర్తలు నల్లారి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు.

# క్షయ వ్యాధిని శాశ్వతంగా నిర్మూలిద్దాం

**సర్పంచ్ లక్ష్మీపతి రెడ్డి**




రేణిగుంట: జూలై 14, మనం న్యూస్ ప్రతినిధి మానవునికి ఆరోగ్యమే అతి ముఖ్యమైనది, మానవుడు ఆరోగ్యంగా ఉంటే ఏదైనాసాధించవచ్చు మానవుని జీవితంలో అతి ముఖ్యమైనది ఆరోగ్యంగా ఉండడం, మనిషి ఆరోగ్యం గా జీవిస్తే ఏదైనా సాధించవచ్చు. అది ధనం కావచ్చు, విద్య కావచ్చు మనిషి జీవితంలో అత్యున్నత స్థాయికి ఎదగడానికి మొదట మనం ఆరోగ్యంవంతంగా జీవించాలి. అందులో భాగంగానే ఈరోజు విప్పమని పట్టెడ గ్రామపంచాయతీ నందు గల వేమపురం సంజీవరెడ్డి కాలనీ నందు ఉన్నటువంటి గ్రామపంచాయతీ పరిపాలన భవనం నందు క్షయ (టి బి) వ్యాధికి సంబంధించి అవగాహన సదస్సును డాక్టర్ సయ్యద్ జబ్బర్, మరియు కామరాజు హెల్త్ సూపర్వైజర్, రాఘవేంద్ర హెల్త్ అసిస్టెంట్, సుమ శ్రీ టీవీ సూపర్వైజర్, మరియు గ్రామ సచివాలయానికి సంబంధించినటువంటి యమునా, ఆశా వర్కర్ మోహిని, యొక్క ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ లక్ష్మీపతి రెడ్డి అధ్యక్షతన ఈరోజు ఈ యొక్క క్షయ వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది.

ఈ యొక్క కార్యక్రమం ఉద్దేశించి సర్పంచ్ మాట్లాడుతూ క్షయ వ్యాధి అంటువ్యాధి అయినప్పటికీని దీనిని నిర్మూలించొచ్చు అని డాక్టర్ల సలహా తీసుకొని పూర్తిస్థాయిలో నిర్మూలించ వచ్చని తెలియజేయడం జరిగింది. ఈ యొక్క అవగాహన సదస్సులో క్షయ వ్యాధి యొక్క లక్షణాలను తెలియపరుస్తూ ఈ వ్యాధి సంక్రమించిన వ్యక్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించి దీనికి సంబంధించినటువంటి వ్యాధి పరీక్షలు చేయించుకొని వ్యాధిని నిర్ధారించుకొనవచ్చును. వ్యాధిని నిర్ధారించిన తర్వాత నిర్ధారణ అయితే దీనికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం టిబి ముక్తభారత్ అభియాన్ అనే కార్యక్రమంలో ద్వారా ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందిస్తూ పూర్తిస్థాయిలో మందులను ఉచితంగా వ్యాధి కాలానికి సంబంధించి పూర్తిగా ముందు లను, అందిస్తూ అదేవిధంగా ప్రతి మాసము వారికి ఆరోగ్యవంతమైన ఆహారం తీసుకోనుటకు 1000 రూపాయలు డబ్బులను కూడా ప్రభుత్వం అందచేస్తుంది. కావున ఈ వ్యాధిగ్రస్తులు భయపడాల్సిన అవసరం లేదు ఇది పూర్తి స్థాయిలో నిర్మూలించవచ్చును అదేవిధంగా వ్యాధి రాకుండా ముందస్తు జాగ్రత్తగా మనం వాడేటటువంటి పొగాకు పదార్థాలను ఆల్కహాల్ గుట్కా ఇలాంటి వాటిని మనం వాడకం తగ్గిస్తే ఈ యొక్క వ్యాధి మన దరిదాపులకు కూడా రాదని కావున ప్రజలు ఇలాంటి మారకద్రవ్యాలు అలవాటు పడకుండా ఆరోగ్యవంతమైనటువంటి ఆహారం తీసుకుంటూ ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపాలంటూ సర్పంచ్ తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీకి సంబంధించినటువంటి గ్రామ ప్రజలు మరియు మన మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి విచ్చేసినటువంటి అధికారులు అదేవిధంగా సచివాలయ సిబ్బంది ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది.



# ఘణంగా శంకర్ యాదవ్ జన్మదిన వేడుకలు

చంద్రగిరి జూలై 14 మనం న్యూస్: చంద్రగిరి మండల కేంద్రంలో శానంభట్ల సర్పంచ్ యశోద భర్త,వైఎస్సార్ సిపి చంద్రగిరి మండలం బిసి సెల్ అధ్యక్షులు శంకర యాదవ్ జన్మదిన వేడుకలను వైఎస్సార్ సిపి నాయకులు ఘనంగా నిర్వహించారు.శానంబట్ల శంకర్ యాదవ్ స్నేహితులు,వైఎస్సార్ సిపి నాయకులు,ప్రజాప్రతినిధులు, జన్మదిన వేడుకలను చంద్రగిరిలో ఘనంగా నిర్వహించారు.శంకర్ యాదవ్ ఇలాంటి జన్మదిన వేడుకలను నిండు నూరేళ్లు, అష్టైశ్వర్యాలతో,సుఖ సంతోషాలతో, ఆరోగ్యవంతుడిగా జరుపుకోవాలని, ఆ భగవంతుడు శంకర్ యాదవ్ కు అన్నివిధాలా మంచి జరిగే విధంగా చూడాలని కోరుకున్నామన్నారు. పుట్టినరోజు వేడుకలలో చంద్రగిరి మండలం వైస్ ఎంపీపీ బొజ్జ వెంకటరత్నం,ఎంపీటీసీలు దెయ్యాల మాధవరెడ్డి,బుల్లెట్ చంద్రమౌళి రెడ్డి, చంద్రగిరి మండల వైఎస్సార్ సిపి మాజీ అధ్యక్షులు,మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఎస్ మస్తాన్,పానేటి చెంగల్రాయులు,మోహన్ రెడ్డి,రహీమ్, తదితరులు పాల్గొన్నారు.



# పారిశుద్ధ్య పనులు మరింత మెరుగ్గా చేపట్టాలి

**కమిషనర్ ఎన్.మౌర్య**

నగరంలో పారిశుద్ధ్య పనులు మరింత మెరుగ్గా చేపట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం నగరంలోని మాధవ నగర్, మధురా నగర్ తదితర ప్రాంతాల్లో ప్రజల నుండి అందిన పిర్యాదుల మేరకు పారిశుద్ధ్య, ఇంజినీరింగ్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఉదయం 6గంటల్లోపే నగరంలోని అన్ని ప్రాంతాల్లో ఉన్న చెత్త కుప్పలు తొలగించాలని అన్నారు. వర్షాలు కురిసిన సమయంలో మురుగునీరు రోడ్లపైకి వస్తున్నాయని పిర్యాదులు వస్తున్నాయని ఆ కాలువలను పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. కాలువల్లో చెత్త, మట్టి లేకుండా ఎప్పటికప్పుడు తొలగించేలా చూడాలని అన్నారు. రోడ్లపై ఉన్న గుంతలను పూడ్చాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. చెత్త తరించే వాహనాల రాకపోకల సమయాలను నమోదు చేసిన రికార్డులను కమిషనర్ పరిశీలించారు. కమిషనర్ వెంట డి. ఈ. రమణ, రెవెన్యూ ఆఫీసర్ రవి, సర్వేయర్ కోటేశ్వర రావు, శానిటరీ సూపర్ వైజర్ సుమతి, తదితరులు ఉన్నారు.

# మహిళలను కరెంట్ స్థంభానికి కట్టేసినట్లు ఫేక్ వీడియో సృష్టి

**బంధువులతో ఉన్న ఆస్థి తగాదాల విషయంలో తప్పుడు ప్రచారం కోసం తల్లిని డ్రిప్ పైపులతో కట్టేసి**

**బంధువులే చేశారని ఫేస్ బుక్ లో వీడియో పెట్టిన కొడుకు సురేష్**

**ఘటనను సీరియస్ గా తీసుకున్న అధికారులు...తప్పుడు ప్రచారం కోసం డ్రామా ఆడిన సురేష్ పై కేసు పెట్టేందుకు నిర్ణయం**



శాంతిపురం మండలం జూలై 14 మనం న్యూస్ :సోమవారం ఉదయం మండల పరిధిలోని తమ్మిగానిపల్లి కర్లగట్ట గ్రామానికి చెందిన ఒక మహిళను కరెంటు పోల్‌కు కట్టివేసినట్లుగా ఉన్న వీడియో ఒకటి సోషల్ మీడియాలో హల్ చల్ చేసింది. ఈ ఘటనపై విచారణ చేపట్టిన రాళ్ళబూదుగూరు ఎస్ఐ నరేష్ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.తమ్మిగానిపల్లి గ్రామానికి చెందిన మునెప్ప అనే వ్యక్తికి ఇద్దరు భార్యలు ఉన్నారు ు మునెమ్మ, గంగమ్మ. మునెప్ప ఆరోగ్యం సరిగా లేక, 05-07-2025 న మరణించాడు. ఆయన యొక్క క్రియా కర్మలు ఆదివారం ముగిశాయి.ఈ నేపథ్యంలో గంగమ్మ కుమారుడు సురేష్ అనే వ్యక్తి, సోమవారం ఉదయం తన తల్లిని (గంగమ్మను) కరెంటు పోల్ వద్ద నిలబెట్టి, డ్రిప్ పైప్ చుట్టి వీడియో తీసి ఫేస్బుక్ లో పోస్ట్ చేశాడు. ఆ వీడియోలో ఆస్తి తగాదాల నేపథ్యంలో తన పిన్నమ్మ కుమారుడు మంజునాథ్ ఇలా చేశాడని ఆరోపించాడు .అయితే విచారణలో తెలిసింది మంజునాథ్ సంఘటన సమయంలో అక్కడ లేరు అని మునెమ్మ కుమార్తెలు మాత్రం అక్కడే ఉండి గడ్డి కోస్తూ ఉన్నారు.వీడియో తీశారు అనేది వారందరి సమక్షంలోనే జరిగి ంది.రాళ్ళబ ూదుగూరు ఎస్ఐ నరేష్ ఘటన స్థలాన్ని సందర్శించినప్పుడు గంగమ్మ కరెంటు పోల్ దగ్గర ఉండగా, డ్రిప్ పైప్ చుట్టివున్నారు, కానీ ఆమెను కట్టివేయలేదు.ఈ వీడియో పూర్తిగా ఆస్తి సంబంధిత తగాదాల నేపథ్యంలో సృష్టించిన డ్రామా అని తెలిసింది.




# తుమ్ముకుప్పం దళిత వాడలో దళితుడిపై కత్తితో దాడి వ్యక్తి కి తీవ్ర రక్తగాయం

బంగారుపాలెం జూలై 14 మనం న్యూస్. బంగారుపాలెం మండలం తుమ్మ కుప్పం దళిత వాడలో గ్రామంలో నివాసం ఉన్న కె. రామ్ విలాస్ పాశ్వాన్ వయస్సు 28 సంవత్సరాలు తండ్రి. కె.బాబు వృత్తి వ్యవసాయం. ఇతను తన గ్రామ సమీపంలో వ్యవసాయ పొలంలో వరి నారు పోసి ఉండగా వీరుపాక్షి. పురం గ్రామస్తుడు అహ్మద్ భాష అను అతను రామ్ విలాస్ అను అతని వరి నారు పైరు లో రెండు మూడు పర్యాయాలుగా మేకలను వరినారు పైరు లో వదిలి పైర నాశనం చేసినాడని రామ్ విలాస్ సదరు అహ్మద్ భాషను మందలించినాడని, ఇరువురికి నిన్నటి దినం గొడవ జరిగినదని, అది మనసులో పెట్టుకుని సోమవారం. ఉదయం 7:30 గంటలకి ఈ అహ్మద్ భాషా అతను రామ్ విలాస్ ను తుమ్మకుప్పం బస్ స్టాప్ వద్ద కత్తితో దాడి చేసి హత్య ప్రయత్నం చేసినాడని రామ్ విలాస్ కు ఎడమ కాలు ఎడమ చేయికి బలమైన రక్త గాయం అయినది. రామ్ విలాస్ ప్రస్తుతం సిఎంసి. ఛీలా పల్లి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ వున్నాడు. అహ్మద్ భాషా పై ఎస్సీ. ఎస్టి. హత్య యత్నం కేసు నమోదు.ఈ కేసును బంగారు పాల్యం ఇన్స్పెక్టర్ కేసు నమోదు చేసి బంగారు పాల్యం ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్. కత్తి శ్రీనివాసులు తెలిపారు


## ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే

# ప్రతి అర్జీని గడువులోగా సంతృప్తి స్థాయిలో పరిష్కరించాలి

**రీ ఓపెన్ కి తావు లేకుండా ఆర్జీలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి**

**ఈనెల 21వ తేదీన నిర్వహించే పి జి ఆర్ ఎస్ కార్యక్రమం నందు భూ సమస్యలపై పరిష్కరించడానికి సంబంధిత ఎమ్మార్వోలు, డిప్యూటీ తాహసిల్దారులు నివేదికలతో హాజరు కావాలి**

**ఈరోజు నిర్వహించిన పి జి ఆర్ ఎస్ కార్యక్రమం నందు ప్రజల నుంచి వచ్చిన వినతులు 299:జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**





(చిత్తూరు, జూలై 14 మనం న్యూస్): ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే ప్రతి అర్జీని నిర్ణీత గడువులోగా రీ ఓపెన్ కి ఆస్కారం లేకుండా నాణ్యతతో పరిష్కారం చూపేలా సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు.స్థానిక కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన పి.జి.ఆర్.యస్ కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజలు అందజేసిన అర్జీలను కలెక్టర్ సుమిత్ కుమార్ స్వీకరించారు. జిల్లా కలెక్టర్ వారితో పాటు జిల్లా జాయింటు కలెక్టరు జి. విద్యాధరి, ట్రైనీ కలెక్టర్ నరేంద్ర పాడెల్ తో పాటు ప్రజల నుంచి అర్జీ స్వీకరించే కార్యక్రమంలో డి ఆర్ ఓ మోహన్ కుమార్, ఆర్డీవో శ్రీనివాసులు, డిప్యూటీ కలెక్టర్ విజయలక్ష్మి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సంధర్బంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక(%ూ+ూ%) లో వచ్చిన అర్జీలను నాణ్యతతో గడువులోగా పరిష్కారం చూపాలని, ఎలాంటి అలసత్వం ఉండరాదని తెలిపారు. పరిష్కారం చూపలేని అర్జీద ారునికి స్పష్టంగా ఎండార్స్మెంట్ చేసి తెలపాలని ఆదేశించారు. రీ ఓపెన్ కి తావు లేకుండా పరిష్కారం చూపాలని అన్నారు. ఈనెల 21వ తేదీన నిర్వహించే పిజిఆర్ఎస్ కార్యక్రమం నందు భూ సమస్యలు పరిష్కరించడానికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని ఆరోజు సంబదిత ఎమ్మార్వోలు, డిప్యూటీ తాహసిల్దార్లు కచ్చితంగా నివేదికలతో రావాలని ఆదేశించారు.

మొత్తం : 299 అర్జీలు

ఇందులో శాఖల వారీగా అర్జీల వివరాలు : రెవిన్యూ శాఖకు సంబంధించి 198, పోలీస్ శాఖ 9, పంచాయతీరాజ్ 4, విద్యాశాఖ 7, ఐసిడిఎస్ 1, డిసేబుల్ వెల్ఫేర్ 5, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ 1, దేవదాయ శాఖ 1, రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ 3, డిఆర్డిఏ 17, డ్వామా 5, విద్యుత్ శాఖ 5, పౌరసరసాల శాఖ 6, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ 4, పశుసంవర్ధక శాఖ 1, పట్టు పరిశ్రమల శాఖ 1, డిసిహెచ్ఎస్ 1, గురుకులం 14, డీ ఎం హెచ్ ఓ 1, భూగర్భ గనుల శాఖ 1, సర్వ శిక్ష అభియాన్ 5, ఉద్యాన శాఖ 2, రహదారులు మరియు భవనముల శాఖ 2, ఎంపీడీవో వి. కోట 1, ఎల్ డి ఎం 2, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ 1, స్నాతక విద్య 1 వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులు సమస్యలను జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్, ట్రైనీ కలెక్టర్, డి ఆర్ ఓ, ఆర్ డి ఓ, డిప్యూటీ కలెక్టర్ విజయలక్ష్మిలకు అందజేశారు.

ఈ కార్యక్రమంలో వివిద శాఖలకు సంబందించిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతోసంకట హర చతుర్దశి వ్రత పూజలు.



పీలేరు జూలై 14 మనం న్యూస్: పీలేరు అయ్యప్ప నాయిని చెరువువద్దనున్న శ్రీ అభీష్ట వరసిద్ధి వినాయక స్వామి ఆలయంలో సోమవారం సంకటహరచతుర్థి సందర్భంగా ప్రత్యేకంగా వినాయక స్వామి సుబ్రహ్మణ్యం స్వామి అయ్యప్ప స్వాములకు ప్రత్యేకఅభిషేకాలు అలంకరణలు పూజలు నిర్వహించి చతుర్దశి నాడు వినాయకుడుఎదుర్కొన్న కథను చదివి వినిపించారు చంద్రునికి ప్రత్యేక పూజలు చేసి భక్తులకు తీర్థ ప్రసాదాలు ఆశీర్వాదాలు అందజేశారు. అనంతరం అల్పాహారంవితరణ కావించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సంకటహర చతుర్దశి వ్రతం ఆచరించారు.

# ఉపాధి హామీ పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోండి

**ఉచిత పండ్ల తోటలో పెంపకానికి ప్రభుత్వం ప్రోత్సాహం : ఏ పి ఓ సంధ్యారాణి**





పూతలపట్టు జూలై 14(మనం న్యూస్):ఉపాధి హామీ పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకుని ఉచిత పండ్ల తోటల పెంపకాన్ని పూర్తిగా సబ్సిడీ ద్వారా ప్రభుత్వం రైతులకు ప్రోత్సాహం అందిస్తుందని దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఉపాధి హామీ పథకం ఏపీఓ సంధ్యారాణి పేర్కొన్నారు సోమవారం పూతలపట్టు మండల అభివృద్ధి కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీపీ కుమారి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది ఈ సందర్భంగా తాసిల్దారు రమేష్ బాబు మాట్లాడుతూ పూతలపట్టు పోలీస్ స్టేషన్ పక్కన గల స్థలం పోలీసుల శాఖకు సంబంధించిందని ఆ స్థలమునందు అన్న క్యాంటీన్ ఈ ఎస్సై హాస్పిటల్ ఏర్పాటు చేయడం కోసం 50 సెంట్లు భూమి అవసరం ఉందని ఈ విషయమై నివేదిక జిల్లా కలెక్టకు పంపించడం జరిగిందన్నారు అదేవిధంగా జవహర్ నవోదయ స్కూలు ఏర్పాటు చేయడం కోసం సుమారు 15 ఎకరాల భూమి అవసరం ఉందని ఎవరైనా డీకేటి భూములు కలిగిన రైతులు ముందుకు వచ్చి భూములు ఇస్తే వారికి దాని అనుకూలంగా వేరేచోట భూమి కేటాయిస్తామని అన్నారు అనంతరం ఏపీఓ సంధ్యారాణి మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం ద్వారా పలు రకాల పండ్ల తోటలో పెంచుకోవడం కోసం రైతులకు కావలసిన రకాల చెట్లను కావాలనుకునేరైతులు ప్రతి సోమవారం తమ కార్యాలయానికి వచ్చి సంప్రదించాలని కోరారు అందులో పండ్లతోటలోని రకాలు మామిడి జామ నిమ్మ సపోటా దానిమ్మ డ్రాగన్ ఫ్రూట్స్ కొబ్బరి ఆయిల్ ఫామ్ యాపిల్ బేర్ మునగ మల్లీ గులాబి వంటి మొక్కలు పెంచుకోవడం కోసం పూర్తిగా రైతులకు ఉచితంగా అందిస్తామని అన్నారు అనంతరం వ్యవసాయ అధికారిని మధురవాణి మాట్లాడుతూ రైతులకు ఉచితంగా కంది ఉలవలు నాలుగు కేజీల బ్యాగులు ఉచితంగా అందిస్తామని ఆమె తెలిపారు జిల్లా స్థాయి అధికారుల నుండి ఆదేశాలు అందాక వాటిని పంపిణీ చేస్తామన్నారు కొత్తకోట చిన్న బండపల్లి పాపి నాయన పల్లి తిమ్మిరెడ్డి పెళ్లిచిటికరాల కోటవారిపల్లె పాపనాయన పల్లి తిమ్మిరెడ్డి పెళ్లి కోసం నిధులు మంజూరు అయిందని తెలిపారు ఎస్సీసబ్ ప్లాన్ నిదురతో సీసీ రోడ్లకు 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి నిధులు మంజూర అయిందన్నారు కార్యక్రమంలో ఎంపీడీవో నాగరాజ్ వైస్ ప్రెసిడెంట్ ద్వారకనాథరెడ్డి జడ్పిటిసి దేవిక విద్యాశాఖ అధికారి మధుసూదన్ రెడ్డి ఆరోగ్య శాఖ పశు వైద్య శాఖ పంచాయతీరాజ్ హౌసింగ్ ఫారెస్ట్ ఆర్టీసీవివిధ శాఖల నుంచి అధికారులు పాల్గొన్నారుసర్పంచులు ఎంపీటీసీలు పంచాయతీ కార్యదర్శులు బేబీ లక్ష్మీ జరీనా వెంకటరమణ విజయలక్ష్మి రాణమ్మ జై చంద్ర రెడ్డి ఏటీఎం సింగన్న పశు వైద్యాధికారి దీపారాణి చాణిక్య సర్పంచ్ ఎంఎస్ మనీ బాబు డి యోగమూర్తి ఐసిడిఎస్ వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు బయటిపల్లి సర్పంచ్రామ తులసి

# 1ఎం 1బిఫ్యూచర్ రెడీ ఇన్స్టిట్యూషన్ గా కుప్పం ఇంజనీరింగ్ కళాశాల




కుప్పం జూలై 14 మనం న్యూస్:కుప్పం ఇంజనీరింగ్ కళాశాల స్వయంప్రతిపత్తి, 1ఎం1బి వన్ మిలియన్ ఫర్ వన్ బిలియన్ సంస్థతో తో అవగాహన ఒప్పందం ఎం ఓ యూ చేసుకొని 1ఎం1బి ఫ్యూచర్ రెడీ ఇన్స్టిట్యూషన్ గా మారింది .1ఎం 1బి ఐక్యరాజ్యసమితి చే గుర్తింపు పొందినలాభాపేక్షలేని సంస్థ, ఇది విద్య సంస్థను 1ఎం1బి ఫ్యూచర్ రెడీ ఇన్స్టిట్యూషన్ మార్చడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ సహకారంతో పరిశ్రమ-సమలేఖనం చేసిన నైపుణ్య అభివృద్ధి, విద్యార్థులకు మెరుగైన ప్లేస్మెంట్ కల్పించడముతోపాటు గ్లోబల్ఎక్స్పోజర్ పై దృష్టి పెట్టడానికి అవకాశం లభిస్తుంది . 2014లో స్థాపించబడిన 1ఎం1బి ఐక్యరాజ్యసమితి ఈ సి ఓ ఎస్ ఓ సి తో ప్రత్యేకసంప్రదింపుల హోదాను కలిగి ఉంది మరియు ఐక్యరాజ్యసమితి గ్లోబల్ కమ్యూనికేషన్స్ విభాగానికి అనుబంధంగా ఉంది. ఏ ఎల్మరియు గ్రీన్ స్కిల్స్లో 1ఎం1బి యొక్క వివిధ కార్యక్రమాలు ఐక్యరాజ్యసమితి సస్టైనబుల్ డెవలప్మెంట్ గోల్స్ ఎస్ డి జి ఎ స్ తోఅనుసంధానించబడ్డాయి. ఇది ప్రధానంగా భారతదేశం నుండి యువత నేతృత్వంలోని ఆవిష్కరణలు మరియు మార్పుతయారీదారులను న్యూయార్క్ లోని ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యాలయంలో ఏటా జరిగే 1ఎం1బియాక్టివేట్ ఇంపాక్ట్ సమ్మిట్లో పాల్గొని ప్రదర్శించడానికి అవకాశం కల్పిస్తుంది.ఈ ఎం ఓ యూ కార్యక్రమంలో కుప్పం ఇంజనీరింగ్ కళాశాల వైస్ చైర్మన్ డాక్టర్ ఎస్. సునీల్ రాజ్, ప్రిన్సిపాల్ డాక్టర్ఎస్. సుధాకర్ బాబు, 1ఎం1బి లీడ్ సస్టైనబిలిటీ %ఉ% గవర్నమెంట్ అడ్వకేసీ శ్రీమతి దీపికా వెంకటేష్ మరియు శిక్షణ మరియుప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ డి. జయకుమార్ పాల్గొన్నారు.వైస్ చైర్మన్ డాక్టర్ ఎన్. సునీల్ రాజ్ మాట్లాడుతూ, ఈ ఎం ఓ యూ ద్వారాకుప్పం ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులను వాస్తవ ప్రపంచ సవాళ్లకు, ఉద్భవిస్తున్న కెరీర్ అవకాశాలకు, స్థిరమైనభవిష్యత్తుకు దోహదపడేలా సాధికారత కల్పించడముతోపాటు కృత్రిమ మేధస్సు మరియు గ్రీన్ స్కిల్స్ వంటి అభివృద్ధిచెందుతున్న సాంకేతికతలపై నైపుణ్య- మెరుగుపరచుకునే వర్క్షాప్ లలో పాల్గొనడం, వ్యవస్థాపకత మరియు నాయకత్వఅభివృద్ధి కార్యక్రమాలు మెంటర్షిప్ మరియు కెరీర్ మార్గదర్శకత్వం జాతీయ మరియు అంతర్జాతీయ వేదికలలో వారి పనిని ప్రాతినిధ్యం వహించే అవకాశాలు కల్పించబడుతాయని తెలిపారు

# సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే షాజహాన్ భాష






రామసముద్రం జూలై 14 మనం న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా రామసముద్రం మండలం చెంబకూరు గ్రామపంచాయతీలో మదనపల్లి ఎమ్మెల్యే పర్యటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే షాజహాన్ భాష చెంబకూరు గ్రామపంచాయతీలో ఇంటింటికి స్వయంగా వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకోవడం జరిగింది. అలాగే ఎవరికైనా పథకాలు అందని పక్షాన అక్కడికక్కడే అర్హులకు పథకాలు అందేలా చర్యలు తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మహిళలు ఎమ్మెల్యేకు మంగళహారతులతో స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల పక్ష నాయకుడు మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అందిస్తున్న పథకాలను అర్హుల ప్రజలకు అందేలా చూడాలని ప్రభుత్వ అధికారులకు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు విజయకుమార్ గౌడ్, మండల నాయకులు,మాజీ సర్పంచ్ తిప్పన్న, శివారెడ్డి, కృష్ణమరాజు, రాజేష్ స్వామి,సర్పంచ్ ఇంజం వెంకటరణ,చలపతి నాయుడు, వికాస్ స్వామి, వెంకటేష్ రంగానికి,పంచాయితీ చేర్మెన్ టేకుపల్లి రామమూర్తి, టేకుపల్లి రమణ, నాగప్ప, కొమ్ము శ్రీనివాసులు, మట్లవారి పల్లి కిట్ట, నడుంపల్లి రమేష్, లోకనాద్ రాజు,కైకాల శ్రీనివాసులు, కైకాల కృష్ణ మోహన్, విజయ్ కుమార్, మని,క్రాంతి కుమార్, నాయకులు, కార్యకర్తలు, సంఘమిత్రలు, సిసి లు, మహిళలు పాల్గొనడం జరిగింది.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు 43 వినతులు

**కమిషనర్ ఎన్.మౌర్య**




తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు 43 వినతులు వచ్చాయని కమిషనర్ మౌర్య తెలిపారు. సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఫోన్ ద్వారా 15 మంది తమ సమస్యలు తెలుపగా, 28 మంది నేరుగా వచ్చి వినతులు సమర్పించారు. వార్డుల్లో సమస్యలు పరిష్కరించాలని డిప్యూటీ మేయర్ ఆర్.సి.మునికృష్ణ కోరారు. సంజయ్ గాంధీ కాలని లో మురుగు నీటి కాలువలు శుభ్రం చేయాలని, కొర్లగుంట, మధురా నగర్ లో సి.సి.రోడ్లు ఏర్పాటు చేయాలని, సుందరయ్య నగర్ లో చెట్ల కొమ్మలు తొలగించాలని, దివ్యాంగుల పింఛన్ ఇప్పించాలని, కోటకొమ్మల వీధి లోని అన్నమయ్య హోటల్ వద్ద పరిసరాలు శుభ్రం చేయించాలని, గిరిపురం మెయిన్ రోడ్డు నందు కాలువ పూడిక తీసి నిర్మాణం చేయాలని, శివజ్యోతి నగర్ లోనీ ఖాళీ స్థలం కోర్టులో ఉన్నా కొంతమంది అక్రమంగా నిర్మాణాలు చేస్తున్నారు న్యాయం.చేయాలని, హోమ్ స్టే ల.పేరుతో నగరంలోని రోడ్లపై పార్కింగ్ చేయడంతో ఇబ్బందులు వస్తున్నాయని, నెహ్రూ నగర్ నందు డీకేటి భూమిలో నిర్మాణాలు చేస్తున్నారు అడ్డుకోవాలని, తిమ్మినాయుడు పాలెం లో తెలుగుగంగ నీరు ఇప్పించాలని, పారిశుద్ధ్యం మెరుగ్గా చేపట్టాలని కోరారు. తిలక్ రోడ్డులోనీ మ్యాన్ హోల్ పక్కన ఉన్న గుంట పూడ్చాలని, సంజయ్ గాంధీ కాలని లో స్క్రాప్ షాప్ వలన పెద్ద శబ్దాల తో ఇబ్బందిగా ఉంది పరిష్కరించాలని కోరారు. ఆయా సమస్యలను విభాగాల వారికి పంపి వెంటనే పరిష్కరించాలని ఆదేశించామని అదనపు కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్, గోమతి, రెవెన్యూ అధికారులు రవి, డీసీపీ ఖాన్, వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ నాగేంద్ర, హార్టికల్చర్ ఆఫీసర్ హరికృష్ణ, డి.ఈ.లు, ఏసిపి లు, శానిటరీ సూపర్ వైజర్లు, తదితరులు ఉన్నారు.

# మీ అందరి సాకారంతోనే ముందుకెళ్దాం: విండో చైర్మన్ ముత్తం ప్రభాకర్

**మీ అందరి సాకారంతోనే ముందుకెళ్దాం -విండో చైర్మన్ ముత్తం ప్రభాకర్**

**టిడిపితోనే బిసిలకు రాజకీయ భవిష్యత్తు -క్లస్టర్ ఇన్చార్జ్ కొట్టే శివ కుమార్**

**సింగిల్ విండో చైర్మన్ పదవిని బిసిలకు కేటాయించడంతో ఎమ్మెల్యే పులివర్తి నాని పై హర్షం వ్యక్తం చేస్తున్న బిసి వర్గాలు**



చిన్నగొట్టిగల్లు జూలై 14 మనం న్యూస్: కూటమి నాయకుల అందరి సహాయ సహకారాలతోనే పార్టీని ముందుకు తీసుకెళ్దామని చిన్నగొట్టిగల్లు మండల సింగిల్ విండో అధ్యక్షుడు ముత్తం ప్రభాకర్ అన్నారు. బిసి సామాజిక వర్గానికి చెందిన తనను, సింగల్ విండో చైర్మన్ గా నియమించడంతో పార్టీ శ్రేణులుకు ఆయన కృతజ్ఞతలు తెలుపుతూ, ఎమ్మెల్యే పులివర్తి నానికి రుణపడి ఉంటానన్నారు. సోమవారం ముత్తం ప్రభాకర్ ప్రమాణ స్వీకార కార్యక్రమ ఏర్పాట్లుకు పార్టీ శ్రేణులతో కలిసి సమాలోచన చేశారు. ఈ సందర్భంగా క్లస్టర్ ఇన్చార్జ్ కొట్టే శివ కుమార్ మాట్లాడుతూ ఎమ్మెల్యే పులివర్తి నాని చిన్నగొట్టిగల్లు మండలంలో సింగల్ విండో పదవిని బిసి సామాజిక వర్గానికి చెందిన వారికి కేటాయించడం సంతోషదాయకమన్నారు. బీసీ వర్గాల వారికి రాజకీయ భవిష్యత్తు తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమన్నారు. తెలుగుదేశం పార్టీ మండల ఉపాధ్యక్షుడు మునస్వామి నాయుడు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి బీసీలు వెన్నెముక లాంటి వాళ్ళని అన్నారు.ఎమ్మెల్యే పులివర్తి నాని మద్దతుతో పార్టీ ప్రతిష్టత ను పెంచేలా ప్రతి ఒక్కరం ఐక్యమత్యంతో కలిసికట్టుగా పని చేద్దామని పిలుపునిచ్చారు. భాకారపేట మాజీ సర్పంచ్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ కష్టపడుతున్న ప్రతి ఒక్కరికి సముచిత స్థానంతో పార్టీ గౌరవిస్తుందని వెల్లడించారు. బీసీలకు మద్దతునిచ్చిన ఎమ్మెల్యే పులివర్తి నానికి మరింతగా తోడ్పాటు అందించి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలోకూటమి శ్రేణులు పాల్గొన్నారు.




## వైభవంగా ద్రౌపది దేవి కల్యాణోత్సవం

మనం న్యూస్ సదుం జులై 14 :చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గం సదుం మండలం సదుం గ్రామపంచాయతీ పరిధిలోని బట్టువారిపల్లి వద్ద వెలసిన ద్రౌపతమ్మ ఆలయంలో సోమవారం సాయంత్రం ద్రౌపతి దేవి, కళ్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాని సదుము ఉపసర్పంచ్ బాబు రెడ్డి దంపతులు, జాంద్రపేటకు చెందిన మల్రెడ్డి దంపతులు కళ్యాణోత్సవంలో ఉభయ దారులు వ్యవహరించారు. ఇటీవల ప్రారంభమైన మహాభారత యజ్ఞంలో భాగంగా ఈ కళ్యాణోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బోయకొండ ఆలయ మాజీ కమిటీ సభ్యుడు భాస్కర్ రెడ్డి, సదం ప్రాథమిక పాఠశాల మాజీ ప్రధానోపాధ్యాయుడు కృష్ణారెడ్డి, విశ్రాంత ఉపాధ్యాయుడు మోహన్ రెడ్డి ,చిన్న రమణ, రామానుజులు పెద్ద సంఖ్యలో స్థానికులు పాల్గొన్నారు

## పుర మిత్ర మరియు మనమిత్ర ద్వారాపురసేవలువినియోగించుకోమని సూచించిన

**మునిసిపల్ కమిషర్ శ్రీనివాసరావు**



కుప్పం జూలై 14 మనంన్యూస్: కుప్పం మునిసిపాలిటీ కి సంబంధించి ప్రజలకు విజ్ఞప్తి చేయడం ఏమనగా ప్రభుత్వం ప్రవేశ పెట్టిన “పుర మిత్రమరియు మన మిత్ర” యాప్ ను ప్రజలు ఉపయోగించడం వలన వారి యొక్క ప్రాపర్టీ ట్యాక్స్, వాటర్ చార్జెస్, టెడ్లైసెన్స్ యొక్క వివరాలు మరియు ఇతర పురసేవలు, చెల్లింపులు చేయడానికి కార్యాలయముకు వెళ్ళకుండా “పుర మిత్ర యాప్ మరియు మన మిత్ర”యాప్ఏసమయములోనైనా రియల్ టైం వివరాలను ప్రజలుతెలుసుకొని ఈ యాప్ ద్వారానే చెల్లింపులు కూడా చేసుకోవచ్చును. కావున ఈ విషయాన్ని గమనించిప్రజలందరూ “పుర మిత్ర యాప్ మరియు మన మిత్ర వాట్సాప్ 9552300009 సేవలను వినియోగించుకోవాలనిమరియు యాప్ ను డౌన్ లోడ్ చేసి రిజిస్ట్రేషన్ చేయుటకు మునిసిపల్ సిబ్బంది వచ్చినపుడుసహకరించవలసినదిగా ప్రజలకువిజ్ఞప్తి చేయడమైనది.

## బూసపాళ్యం గిరిజనులకు స్మశానం దారి కబ్జా

**సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేయాలని వినతి**



తిరుపతి జిల్లా వెంకటగిరి రూరల్ మండలం వల్లి వేడు పంచాయతీలోనీ బూసపళ్యం గిరిజనులు 14-07-2025 వ తేదీన వెంకటగిరి తహసీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ సునీత గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా దళిత గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి వై.నందయ్య మాట్లాడుతూ,07-07-2025 వ తేదీన బూసపాళ్యం గిరిజనులు స్మశాన దారి కబ్జా గురించి రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ గారికి,తిరుపతి కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్లు గారికి అర్జీ ఇవ్వడమైనదని 11-07-2025 వ తేదీన వెంకటగిరి తహసీల్దార్ గారికి పరిశీలించాలని జిల్లా కలెక్టర్ గారు చెప్పడం జరిగింది.స్పందిన వెంకటగిరి తహసీల్దార్ నరసింహరావ్ గారు గిరిజనులు కాలానికి వెళ్లి ఎస్.టీ.కాలని నుండి స్మశానం వరకు నడిచి పరిసీలించడమైనది.ఈ విషయమై 14-07-2025 వ తేదీన సీనియర్ అసిస్టెంట్ సునీత గారు తహసీల్దార్ గారితో మాట్లాడి స్మశాన దారి కబ్జా నుండి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడమైనదీ.ఈ కార్యక్రమంలో గిరిజనులు కె.సిద్దరామయ్య, పి.వెంకటేశ్వర్లు,పి.నాగేశ్వరీ, జి.సుబ్బమ్మ,ఆర్. ఓసూరమ్మ , టీ.ధనమ్మ తది తరులు పాల్గొన్నారు.

## బాబు మాట మోసాల మూట.. మాజీ మంత్రి పెద్ది రెడ్డి



మనం న్యూస్ సదుం జూలై 14: చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గం సదుం మండలం యర్రాతివారిపల్లి లో వైసీపీ కార్యకర్తల సమావేశం జడ్పీటీసీ సోమశేఖర్ రెడ్డి అధ్యక్షతన జరిగింది ఈకార్యక్రమానికి మాజీ మంత్రి పుంగనూరు %మీూా% పెద్ది రెడ్డి రామచంద్ర రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ చంద్రబాబు మాటలు మోసాల మూటలని ఆయన నాటి నుండి నేటి వరకు ప్రజలను ఎన్నికల సమయంలో మాయ మాటలు చెప్పి మోసం చేయడం అధికారంలోకి వచ్చి ఇచ్చిన వాగ్ధనాలను నెరవేర్చకపోవడం ఆయనకు పరిపాటిగా పెట్టుకొన్నారని ఏదేవచేసారు ప్రజలను చైతన్య పరుస్తూ బాబు ష్యూరిటి మోసం గ్యారంటీ అనే కార్యక్రమం ప్రజలను చైతన్య పరచడంలో వైసీపీ కార్యకర్తలు, నాయకులు అను నిత్యం శ్రమించి కూటమి ప్రభుత్వం కూలాదోయడంలో ముందుండాలని పిలుపునిచ్చారు ఈకార్యక్రమం వైసీపీ నాయకులు మాజీ జడ్పీ వైస్ చైర్మన్ పెద్ది రెడ్డి, పోకల అశోక్ కుమార్ అనూష రెడ్డి, శ్రీనాథ రెడ్డి,కృష్ణా రెడ్డి, నారాయణ రెడ్డి, భాస్కర్ రెడ్డి, ప్రకాష్ రెడ్డి, ర్డేటప్ప రెడ్డి, పెద్ద సంఖ్యలో మండల స్థాయి నాయకులు, సర్పంచ్ లు ఎంపీటీసీ లు కార్యకర్తలు పాల్గొన్నారు

## పుల్లమ్మ నాయుడు కండ్రిగలో జోరుగా టిడిపి ఇంటింట ప్రచారం.



రామచంద్రపురం: మండలంలోని పుల్లమ్మ నాయుడు కండ్రిగ గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని స్థానిక టిడిపి నాయకులు ఇంటింట ప్రచారాన్ని జోరుగా సాగించారు. సోమవారం తానికొండ రెడ్డప్ప, నూతలపాటి వరప్రసాద్, తానికొండ మురళీమోహన్ నాయుడులు కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో చేసిన అభివృద్ధి సంక్షేమంపై ప్రచారం నిర్వహించారు. ఎన్నికల సమయంలో శాసనసభ్యులు పులివర్తి వెంకట మణి ప్రసాద్( నాని) ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నారని ప్రజలకు వివరించారు. తెలుగుదేశం పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు మహిళలకు ఉచితంగా మూడు వంట గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం, వృద్ధాప్య పింఛన్ల పెంపు, అన్నదాత సుఖీభవ పథకాలను సమర్థవంతంగా అమలు చేసిందన్నారు. ఆగస్టు 15 నుండి మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం పథకం కూడా సీఎం చంద్రబాబు నాయుడు ప్రారంభిస్తారని ప్రజలకు తెలియజేశారు, పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా గ్రామాలలో సిమెంట్ రోడ్లు, మురికినీటి కాలువలు నిర్మించామన్నారు. ఈ కార్యక్రమంలో పి గోపి చౌదరి, హేమాద్రి నాయుడు, నాగరాజు, స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## మునిసిపాలిటి లో ప్రజల వద్దకె సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో కౌన్సిలర్ సోమశేఖర్

కుప్పం జూలై 14 మనం న్యూస్: కుప్పం మున్సిపాలిటి కి సంబంధించి 18 వార్డు మరియు 20వార్డులలో ప్రజల వద్దకే సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంకూటమి ప్రభుత్వం సంవత్సర కాలం అధికారం వచ్చిన తర్వాత జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల ఇంటి వద్దకే వెళ్లి వివరిస్తున్న తెలుగుదేశం నాయకులులి ఈ కార్యక్రమం లో టీటీడీ బోర్డు సభ్యులు వైద్యం శాంతారామ్ , క్లస్టర్ ఇంచార్జి కౌన్సిల్లర్ సోమశేఖర్, జాకిర్ , కో క్లస్టర్ శ్యామ్, విస్తరణ కమిటీ సభ్యులు ఎం. మంజునాథ్, యూనిట్ ఇంచార్జి ఆర్. ఆర్ రవి పార్టీ అధ్యక్షులు అప్పి యూనిట్ కో ఇంచార్జ్ నాను ,,బూత్ కన్వీనర్ ఖాసిం, కె ఎస్ ఎస్ నెంబర్లు తదితరులు పాల్గొన్నారు

## ఆగని బస్సులు అవస్థలు పడుతున్న విద్యార్థిని విద్యార్థులు




శ్రీకాళహస్తిలో ఎన్టీఆర్ పార్కు పక్కన బస్ స్టాప్ నందు ప్రతిరోజు విద్యార్థినీ విద్యార్థులు సాయంత్రం 5 నుంచి బస్సుల కోసం నిరీక్షణ వచ్చిన పల్లెలకు బస్సులు ఆపడం లేదు. చాలా ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు దీనిపై సంబంధిత అధికారులు చొరవ తీసుకొని విద్యార్థిని విద్యార్థులకు ఆర్టీసీ బస్సులు ఆపవలసిందిగా విద్యార్థులు మరియు విద్యార్థిని తల్లిదండ్రులు కోరుతున్నారు.

## సుద్దాల అశోక్ తేజ రచనలో సిఐటియు పాటలు



తిరుపతి జూలై 14 మనం న్యూస్ : 2025 డిసెంబరు 31నుంచి జనవరి 4 వరకు ఐదు రోజులు పాటు విశాఖపట్నంలో జరగనున్న అఖిలభారత మహాసభల సందర్భంగా సిఐటియు విశిష్టతను వివరించేందుకు పాటలను రచించేందుకు సుద్దాల అశోక్ తేజ అంగీకరించారు. తిరుపతి పర్యటనలో ఉన్న సుద్దాల అశోక్ తేజను సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు, కందారపు మురళి కలిసి చర్చించారు. దేశంలో సిఐటియు ప్రభుత్వ రంగాన్ని కాపాడటానికి, అసంఘటిత రంగ కార్మికుల సమస్యల పరిష్కారంలో నిర్వహించిన పాత్ర, విశాఖ ఉక్కు పరిరక్షణ, టీటీడీ లాంటి ఆధ్యాత్మిక క్షేత్రాలు, సాంసంగ్ లాంటి కార్పొరేట్ కంపెనీలు తదితరచోట్ల కార్మికులు ఎదుర్కొంటున్న కష్టాలను పరిష్కరించడానికి నిర్వహించిన పోరాటాలు తదితర అంశాలను వారు చర్చించారు. సిఐటియు అఖిలభారత మహాసభల సందర్భంగా దేశంలోని కార్మిక యోధులు రానున్నారని కోట్లాదిమంది కార్మికులు సమస్యలపై సీఐటీయూ నిర్వహిస్తున్న పాత్ర అభినందనీయమని .... తాను సంతోషంగా సిఐటియు విశిష్టతను వివరించటానికి రచనలు చేస్తానని నర్సింగరావుకు సుద్దాల అశోక్ తేజ హామీ ఇచ్చారు.

## చిత్తూరు ఎమ్మెల్యే నివాసం వద్ద శ్రీసత్యసాయి రథయాత్ర..






(చిత్తూరు ,జూలై14,మనం న్యూస్):– శ్రీ సత్యసాయి బాబా వారి శతజయంతి వేడుకల్లో భాగంగా నిర్వహిస్తున్న శ్రీ సత్యసాయి ప్రేమ ప్రవాహిని రథయాత్ర సోమవారం చిత్తూరుకు చేరుకుంది. శ్రీ సత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమంలో రథయాత్ర సోమవారం మధ్యాహ్నం బీవీ రెడ్డి కాలనీలోని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ గారి నివాసం వద్దకు చేరుకుంది. ఈ సందర్భంగా రథంలోని శ్రీ సత్యసాయి బాబా చిత్రపటానికి ఎమ్మెల్యే పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు కోలాటం, భక్తి గీతాలతో అలరించారు. రథయాత్రలో తెలిపించడానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మేయర్ ఎస్ అముద, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు, తెదేపా నాయకులు, మహిళలు, నగరంలోని పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పై తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోండి.



శ్రీకాళహస్తి, జులై 14,మనం న్యూస్. వివిధ సామాజిక మాధ్యమాల ద్వారా శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి పై కొందరు కావాలని తప్పుడు వార్తలు ప్రచారం చేస్తూ న్యాయ విచారణ పరిధిలో ఉన్న అంశాన్ని రాజకీయం చేస్తూ రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని టీడీపీ నేతలు శ్రీ కాళహస్తి డిఎస్పీ ని కలిసి ఫిర్యాదు చేశారు. కార్యక్రమం లో తెలుగుదేశం నాయకులు మాజీ కౌన్సిలర్ నాగమల్లి దుర్గాప్రసాద్, బాలాజీ రెడ్డి, ఖాదర్, వినయ్ కుమార్, సాయి, చందు, బాలాజీ, గిరిలు పాల్గొన్నారు.

# సుపరిపాలనను వివరిస్తూ... సమస్యలు అడిగి తెలుసుకుంటూ...

**చిత్తూరులో ఇంటింటికి ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్**





(చిత్తూరు,జూలై14మనం న్యూస్,,) : కూటమి ప్రభుత్వం ఏడాదిలో అందించిన సుపరిపాలనను వివరిస్తూ... ప్రజల సమస్యలు అడుగు తెలుసుకుంటూ ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ముందుకు సాగుతున్నారు. "సుపరిపాలనలో తొలి అడుగు – ఇంటింటికి మీ ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా సోమవారం చిత్తూరు నగరపాలక పరిధిలో 20,23,25 వార్డుల పరిధిలో స్థానిక తెదేపా నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లారు. ఇరువారంలో ఇంటింటికి వెళ్లిన ఎమ్మెల్యేకు స్థానికులు మంగళహారతులు, స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి పనులు, అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. చిత్తూరు నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి పై కరపత్రాలను పంపిణీ చేశారు. సందర్భంగా ప్రతి ఒక్కరితో మాట్లాడుతూ.. సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సందర్భంగా ఇరువారంలో సర్వీస్ రోడ్డు పనులకు భూమి పూజ చేశారు. స్థానికంగా ఉన్న శ్రీ కామాక్షమ్మాల్ సమేత నాగేశ్వర స్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మేయర్ ఎస్ అముద, చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు, తెదేపా నాయకులు కాజూరు బాలాజీ, స్థానిక కార్పొరేటర్ అశోక్, ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పై నిరాధార ఆరోపణలు తగవు

**ఆంధ్రప్రదేశ్ గిరిజన సలహా మండలి సభ్యులు ఎం.సుబ్బయ్య**



తమ వద్ద పనిచేస్తున్న డ్రైవర్ని హత్య చేశారన్న నేరారోపణలు అరెస్ట్ అయిన జనసేన నాయ కులు కోటా వినుత, కోట చంద్రబాబు ఎమ్మె ల్యే సుధీరన్న పై నిరాధార ఆరోపణలు చేయటం తగదు అని. ఆంధ్రప్రదేశ్ స్టేట్ గిరిజన సలహా మండలి సభ్యులు ఎం.సుబ్బయ్య అన్నారు జనసేన శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇంచార్జ్ కోట వినుత, కోట చంద్రబాబుతో పాటు మరో ముగ్గురిని కోట వినుత దగ్గర పనిచేస్తున్న డ్రైవర్ రాయుడు హత్య చేశారన్న ఆరోపణతో చెన్నై పోలీసులు అరెస్ట్ చేశారు. శనివారం రాత్రి చెన్నైలో కోర్టుకు తీసుకుని వెళ్లేటప్పుడు కోటా వినుత దంపతులు తమ తప్పేమీ లేదంటూ ఇదంతా కావాలనే ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి చేశారు అని ఆరోపించడంపై సోమవారం ఆంధ్రప్రదేశ్ గిరిజన సలహా మండలి సభ్యులు ఎం.సుబ్బయ్య పత్రిక ప్రక టన ద్వారా ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారిపై నేరారోపణ వచ్చిన పుడు దాన్ని నిరూపిం చుకునే బాధ్యత వారిదే అని అన్నారు. అలా చేయకుండా ఇతరులపై అబాండం మోపటం విడ్డూరంగా ఉందన్నారు. ఎమ్మెల్యే సుధీరన్న ఎలాంటి వారో నియోజ కవర్గ ప్రజలందరికీ తెలు సన్నారు. అనవసరంగా తమ ఎమ్మెల్యే పై ఇలాంటి నిందలు వేస్తే ప్రజలే తిరగబడే పరిస్థితి వస్తుందన్నారు. ఎన్నికల ముందు నుంచి సుధీరన్న గెలుపు కోసం ఏనాడు ఆ దంపతులు పనిచేయలేదని గుర్తు చేశారు. అఖండ మెజారిటీతో ఎమ్మెల్యేగా గెలిచి న సుధీరన్న పై ఆనాటి నుంచి విషం చిమ్ముతున్నారని అన్నారు. హత్యకేసులో అరెస్ట్ అవటం తో వారు ఏమి మాట్లాడు తున్నారో వారికే అర్థం కాని పరిస్థితుల్లో ఉన్నారని తెలిపారు. అలాంటి వారు చేసే ఆరోపణలను నమ్మే పరిస్థితుల్లో నియోజకవర్గ ప్రజలు లేరని అన్నారు.

# సంక్షేమ పథకాలను అందించడంలో జగన్మోహన్ రెడ్డి కి దీటు ఎవరు







కేసులకు భయపడేది లేదు చిత్తూర్ ఇంచార్జ్ విద్యానంద రెడ్డి గుడిపాల జూలై 14 మనం న్యూస్: గుడిపాల సంక్షేమ పథకాల అమలు చేయడంలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తప్ప దేశంలో ఇంకెవరు అమలు చేయలేరని మాజీ ఎంపీ రెడ్డప్ప, వైఎస్ఆర్సీపీ చిత్తూరు నియోజకవర్గ ఇన్చార్జ్ విజయానంద రెడ్డి అన్నారు. సోమ వారం గుడిపాల మండలంలోని నరహరి పేట లో చంద్రబాబు మేనిఫెస్టోను గుర్తుకు తెస్తూ కార్య(క్రమం వైఎస్ఆర్సీపీ మండల అధ్యక్షులు ప్రకాష్, స్థానిక సర్పంచ్ రజనీకాంత్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎంపీ రెడ్డప్ప, చిత్తూరు నియోజకవర్గ ఇన్చార్జ్ విజయానంద రెడ్డి మాట్లాడుతూ కూటమి సర్కార్ అధికారం లోకి వచ్చి ఏడాది దాటినా హామీల అమలుకు అడుగులు పడటం లేదన్నారు. ఏదేదో చేస్తామని చెప్పి తీరా అధికారంల ోకి వచ్చాక వాటివైపు కన్నెత్తి చూడటం లేదని విమర్శిం చారు. తాత్కాలిక ఉపశమనం కోసం అరకొరగా ఒకటి, రెండు హామీల అమలుకు శ్రీకారం చుట్టినా అవికూడా పూర్తి స్థాయిలో అమలు జరగడం లేదన్నారు. అనేక ఆంక్షలకు తెరతీసి అర్హులైన అనేక మంది లబ్ది దారులను దగా చేస్తున్నారని సూపర్ సిక్సోనే అమలు చేయాల్సిన హామీలు ఉండగా, బహిరంగస భల్లో, మేనిఫెస్టోలో చెప్పిన అనేక హామీలకు ఇంకా దిక్కు దివానా లేదన్నారు. అక్రమ కేసులకు వైఎస్ఆర్సిపి కార్యకర్తలు నాయకులు ఎవరు కూడా భయపడొద్దని భరోసా ఇచ్చారు. చంద్రబాబు మేనిఫెస్టోను గుర్తుకు తెస్తూ కార్యక్రమాన్ని గ్రామస్థాయిలో చంద్రబాబు ప్రతి ఒక్కరికి తెలిసే విధంగా చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై వైయస్ఆర్ కార్యకర్తలపై ఉందన్నారు. రానున్న ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేసేందుకు ఇప్పటినుండి ప్రతి ఒక్కరూ సమన్వయంతో కృషి చేయాలన్నారు. అనంతరం చంద్రబాబు మేనిఫెస్టోను గుర్తుకు తెస్తూ కార్యక్రమం క్యూఆర్ కోడ్ పోస్టర్ ఆవిష్కరించారు ఈ సందర్భంగా రజనీకాంత్ మాట్లాడుతూ సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందాల అందించాలంటే వైయస్ ప్రభుత్వం రావాల్సిందే. ఈ కార్యక్రమంలో ప్రసాద్ రెడ్డి వైఎస్ఆర్సిపి నాయకులు మధుసూదన్, ఎంపీపీ మధు రెడ్డి, కలై అరసి, సుధాకర్ నాయుడు, ప్రకాష్ యోవాన్, జయకొడి,దీన దయాలన్, మోహన్ సామూవేల్ లతోపాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్షతగాత్రులకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుంది

**అన్నమయ్య జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు బీసీ జనార్దన్ రెడ్డి**

**బాధిత కుటుంబాలకు అవసరమైన సహాయాన్ని జిల్లా యంత్రాంగం అందిస్తుంది**

**జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి**



రాజంపేట జూలై 14 మనం న్యూస్:పుల్లంపేట మండలం రెడ్డిపల్లి చెరువు పై లారీ బోల్తా ఘటనలో క్షతగాత్రులకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని అన్నమయ్య జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు బీసీ జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు.

పుల్లంపేట మండలం రెడ్డిపల్లి చెరువు పై లారీ బోల్తా ఘటనలో క్షతగాత్రులైన వారిని అన్నమయ్య జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు బీసీ జనార్దన్ రెడ్డి మరియు అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి లు సోమవారం ఉదయం రాజంపేట ప్రభుత్వాస్పత్రిలో పరామర్శించారు ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి మంత్రి వర్యులు మరియు జిల్లా కలెక్టర్ లు గాయపడ్డ వారి ఆరోగ్య పరిస్థితిని ఆరా తీసి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులకు మెరుగైన వైద్య సదుపాయం అందించాలని ఆసుపత్రి సూపరిండెంట్ కు ఆదేశాలు జారీ చేశారు

క్షతగాత్రులను పరామర్శించిన అనంతరం మీడియాతో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఈ దుర్ఘటనపై ముఖ్యమంత్రితో మాట్లాడానని ఆయన సూచనల మేరకు బాధితులను పరామర్శించడం జరిగిందన్నారు నిన్న రాత్రి లారీ బోల్తా పడి ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకోవడం చాలా బాధాకరమని పేర్కొన్నారు బాధితులు అందరూ రోజూవారీ కూలీ పనుల చేసుకునే వారిని విధి లేని పరిస్థితిల్లో ఆ లారీపై ప్రయాణించడం వల్ల జరిగిన ఈ దుర్ఘటన దురదృష్టకరమన్నారు ఈ ప్రమాదంలో 5 గురు మహిళలు 4 గురు మగవారు చనిపోయారని మరో 5 మందికి గాయాలయ్యాయి అన్నారు ఇక్కడ స్థానికంగా 4 గురు అడ్మిట్ కాగా 4 గురిని కడప రిమ్స్ కు రిఫర్ చేయడం ఒకరిని కర్నూలు ప్రభుత్వాస్పత్రికి తరలించామన్నారు ఇటువంటి ప్రమాదకర ప్రయాణాలు మంచిది కాదని ప్రభుత్వాలు చెబుతున్నా వారి బతుకు తెరువు కోసం ప్రయాణం చేశారన్నారు చనిపోయిన వాళ్లంతా దాదాపుగా ఒకే కుటుంబానికి చెందిన దగ్గర బంధువులునే విషయం మనస్సును మరింత కలచి వేసిందన్నారు భవిష్యత్తులో ఇటువంటి దురదృష్టకర సంఘటనలు చోటు చేసుకోకూడదనే కోరుకుంటున్నామన్నారు ఈ కుటుంబాలను ఏ విధంగా ఆదుకోవాలనే విషయం ప్రభుత్వానికి నివేదిక ఇచ్చి నిర్ణయం తీసుకుంటామని ఈ ప్రమాద ఘటనపై ఇప్పటికే నివేదికలు అధికారుల నుంచి తీసుకోవడం ప్రభుత్వానికి పంపడం జరిగిందన్నారు బాధిత కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందన్నారు ముఖ్యమంత్రి ప్రభుత్వం తరపున ఆయా కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నామన్నారు అక్కడ వర్షం పడటం అదే సమయంలో ముందున్న వాహనాన్ని లారీ ఓవర్ టేక్ చేసే క్రమంలో పక్కకు జారీ ప్రమాదం చోటు చేసుకున్నట్లు ప్రాథమిక నివేదిక అందిందని పేర్కొన్నారు ప్రమాద స్థలంలో సూచికలు సైన్ బోర్డులు వంటివి ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంటే ఆర్ %డ% బీ శాఖ తరపున ఆయా చర్యలు ఖచ్చితంగా చేపడుతామన్నారు భవిష్యత్తులో ఈ ప్రాంతంలో ఇటువంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా ఆర్ అండ్ బి శాఖ వారికి తగిన ఆదేశాలు జారీ చేశామన్నారు

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆదివారం రాత్రి మామిడికాయల లోడుతో పాటు 21 మంది కూలీలు ప్రయాణిస్తున్న లారీ దురదృష్టవశాత్తు బోల్తా పడిందని ఈ ఘటనలో 9 మంది మరణించారని పేర్కొన్నారు ఈ సంఘటన చాలా దురదృష్టకరమని పేర్కొన్నారు ఈ ఘటనలో చనిపోయిన వారి కుటుంబాలకు మరియు చికిత్స పొందుతున్న క్షతగాత్రులకు ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందన్నారు ఈ మేరకు సంబంధిత శాఖలవారికి ఆదేశాలు జారీ చేశామన్నారు ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా రవాణా రహదారులు మరియు భవనాల శాఖ అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేశామన్నారు

# బుద్ధుని కొండలో విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను గుర్తించి శిక్షించాలి

**ఉద్యమకారుల పట్ల రాజ్యాంగ వ్యతిరేకంగా ప్రవర్తిస్తున్న అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు పె అట్రాసిటీ కేసు నమోదు చేసి సస్పెండ్ చేయాలి.**

**ప్రజా సంక నాయకులు పై తప్పుడు కేసులు పోలీసులు ఉపసంహరించుకోవాలి.**

**మదనపల్లి ప్రజాసంఘాలు.**



మదనపల్లె, జూలై 14,మనం న్యూస్: మదనపల్లి మండలం అంకిశెట్టిపల్లి పంచాయతీలోని బుద్ధుని కొండలో బుద్ధుని విగ్రహాలపై పలుమార్లుగా దాడులకు పాల్పడుతున్న ముష్కరులను వెంటనే గుర్తించి అరెస్టు చేయాలని బహుజనసేన రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ చందు డిమాండ్ చేశారు. గత రెండు మూడు రోజుల క్రితం బుద్ధుని కొండలో బుద్ధుని విగ్రహం తల నరికి చేతిలో పెట్టి విధ్వంసం సృష్టించడానికి ప్రయత్నం చేసిన ముష్కరులను పోలీసులు గుర్తించాలని... గతంలో ఎలాంటి పటిష్టమైన చర్యలు పోలీసు వారు చేపట్టకపోవడం వల్ల మళ్లీ ఇలాంటి సంఘటనలు పునరావతమవుతున్నాయని మీరు వాపోయారు. తాలూకా సిఐ కళా వెంకట్రావు, దుండగులను పట్టుకోవడంలో విఫలమై నిరసన వ్యక్తం చేస్తున్న నిరసన కారుల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైన పద్ధతి కాదని వీరు హితవు పలికారు. ప్రజా సమస్య పరిష్కార వేదిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో మదనపల్లి ప్రజా సంఘ నాయకులు సబ్ కలెక్టర్ గారికి బుద్ధుని కొండలో జరిగిన పరిణామాల పట్ల పోలీసుల దుశ్చర్యల పట్ల, అక్రమ కేసులు బనాయించడం పట్ల కూలంకసంగా చర్చించి పోలీసులపై తగు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సబ్ కలెక్టర్ గారికి తగు సూచనలు చేశారు. అనంతరం వీరు కార్యాలయం బయటకు వచ్చి మాట్లాడుతూ.. మదనపల్లి పోలీసులు దుండగులు పట్టుకోవడంలో విఫలమయ్యారని, ఎస్పీ గారు తన సొంత రాజ్యాంగాన్ని అమలుపరచుకొని నానా హైరానా పట్టిస్తున్నారని , ఎస్పీ గారి దుశ్చర్యలపై కర్నూలు రేంజ్ డీఐజీ ఆఫీసర్ కి కంప్లైంట్ చేశామని వీరు తెలియజేశారు...

కార్యక్రమంలో.. బహుజన సేన నాయకులు గిన్నెల మనోహర్ రెడ్డి, భారతీయ అంబేద్కర్ సేన నాయకులు ముత్యాల మోహన్, బురుజు రవిశంకర్, చాట్ల బయన్న, మరియు ఎస్సీ ఎస్టీ బీసీ నాయకులు శేఖర్ గారు,రాఘవేంద్ర యాదవ్, బ్యాంకు శీనన్న,కుమ్మ హరిబాబు, బీసీ నాయకులు జయశంకర్, బిడికలపల్లి నర్సింహులు, భాను ప్రకాష్, సొట్ట రెడ్ శేఖర్, సిద్దిగల నరేష్, బురుజు రెడ్డి ప్రసాద్ పలక ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# వెబ్ ల్యాండింగ్ ప్రక్రియను ఆర్డీవోలు స్వయంగా పర్యవేక్షించాలి

**రీ సర్వే పూర్తయిన గ్రామాలకు సంబంధించి ఆర్ ఓ ఆర్ లను వెంటనే పబ్లిష్ చేయాలి**

**వృద్ధులు, వికలాంగులకు నెలాఖరులోపు ఇంటింటి రేషన్ పంపిణీ పూర్తి చేయాలి**

**సిడిపిఓలతో సమన్వయం చేసుకొని అంగన్వాడీలకు రేషన్ సరుకులు అందేలా తహశీల్దారులు చర్యలు చేపట్టాలి**

**పిజిఆర్ఎస్ కు సంబంధించి బియాండ్ ఎస్ఎల్ఏ ఉన్న దరఖాస్తులను నిర్దేశిత కాలంలోపు పరిష్కరించాలి: జాయింట్ కలెక్టర్**

(చిత్తూరు, జూలై 14 మనం న్యూస్): వెబ్ లాండింగ్ ప్రక్రియను తహశీల్దార్ లతో సమన్వయం చేసుకొని ఆర్డీవోలు స్వయంగా పర్యవేక్షించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి ఆదేశించారు.

సోమవారం జిల్లా సచివాలయంలోని జేసీ చాంబర్ నుండి పీజీఆర్ఎస్ దరఖాస్తుల పెండెన్సీ, ఇంటి పట్టాలు, సీసీ ఆర్ సి కార్డులు పంపిణీ, జాయింట్ ఎల్ పి ఎం ల పై డిఆర్ఓ మోహన్ కుమార్ తో కలిసి ఆర్డీవోలు, తహశీల్దార్లతో జేసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ వెబ్ ల్యాండింగ్ సంబంధించి తహశీల్దార్ల నుండి ఒరిజినల్ ఫైల్స్ ని తెప్పించుకొని ఆర్డీవోలు తమ కార్యాలయంలో స్వయంగా పరిశీలించి కలెక్టరేట్ కు పంపాలన్నారు. ఈ ప్రక్రియకు అదనపు సిబ్బంది అవసరమైతే మండలాల నుండి సిబ్బందిని కేటాయించుకోవాలన్నారు. అర్జిదారులను పదేపదే కార్యాలయాల చుట్టూ తిప్పుకోకుండా స్లాట్లు ఇచ్చి దరఖాస్తులను స్వీకరించాలన్నారు. రీ సర్వేకు సంబంధించి జిల్లాలో మొదటి దశలో 31 గ్రామాలలో ప్రక్రియ చేపట్టడం జరిగిందని, రీ సర్వే పూర్తి అయిన గ్రామాలకు సంబంధించి ఆర్ ఓ ఆర్ లను ఆర్డీవోలు వెంటనే పబ్లిష్ చేయాలని, మిగిలిన గ్రామాలలో తహశీల్దార్లతో సమన్వయం చేసుకొని ఆర్డీవోలు నెలాఖరు లోపు 13 నోటిఫికేషన్ పూర్తి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గత రెండు నెలల నుండి ఎఫ్ పి షాపుల వద్దనే రేషన్ పంపిణీ చేపట్టడం జరిగిందని, సివిల్ సప్లై అధికారులు డీలర్లతో సమీక్ష చేసుకొని వృద్ధులు, వికలాంగులకు ఇంటింటి రేషన్ పంపిణీ ఈ నెలాఖరులోపు పూర్తి చేయాలని ఆదేశించారు. అంగన్వాడి స్కూల్ లకు రేషన్ పంపిణీ లో భాగంగా డీఎస్ఓ, డిఎం లు స్టేజ్ 2 కాంట్రాక్టర్ల ద్వారా నెలాఖరులోపు రేషన్ పంపిణీ కి చర్యలు చేపట్టాలన్నారు. మండలాలలో తహశీల్దార్లు సిడిపిఓలతో సమన్వయం చేసుకొని రేషన్ అందని అంగన్వాడి కేంద్రాలను ఎఫ్ పి షాపులతో మ్యాపింగ్ చేసి రేషన్ అందించాలన్నారు. మ్యుటేషన్ సంబంధించి బి ఎండ్ ఎస్ ఎల్ ఎ స్థాయిలోని దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. పి జి ఆర్ ఎస్ ద్వారా అందే ప్రతి దరఖాస్తును తహశీల్దారులు నిర్దేశిత కాలంలోపు పరిష్కరించాలని, సిసిఆర్సి కార్డుల పంపిణీ వచ్చేవారం లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. ఇంటి పట్టా కొరకు అందిన దరఖాస్తులను పరిశీలించి అర్హులైన లబ్ధిదారులు గుర్తించి, ఇంటి పట్టా మంజూరు కొరకు సిఫార్సు చేయాలని ఆదేశించారు. జీవో ఎంఎస్ 30 ద్వారా భూమి ఆక్రమించుకున్న వారిలో అర్హులైన లబ్ధిదారులకు భూమి క్రమబద్ధీకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. తహశీల్దార్లు గ్రామాలలో గ్రామసభలు నిర్వహించి జాయింట్ ఎల్ పి ఎం దరఖాస్తులను పురస్కరించాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు డిస్ట్రిక్ట్ ల్యాండ్స్ అండ్ సర్వే ఏడి జయరాజ్, డీఎస్ఓ శంకరన్, డిప్యూటీ కలెక్టర్లు అనుపమ, విజయలక్ష్మి, కలెక్టరేట్ సెక్షన్ సూపర్ ఇంటెండెంట్ లు తదితరులు పాల్గొన్నారు.



### అన్ని ఎంపీఎఫ్ సి గోడౌన్లు

# ఐదు రోజుల లోపల మౌలిక వసతుల కల్పించడం జరుగుతుంది

**జిల్లాలో 30,500 మెట్రిక్ టన్నుల వేరుశనగ విత్తనాలు పంపిణీ చేయడం జరిగింది.**

**జిల్లాలో రైతులకు సరిపడే ఎరువులు సిద్ధంగా ఉన్నాయి.**

**: జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**

చిత్తూరు, జూలై 14 : అన్ని ఎంపిఎఫ్ సి గోడౌన్ ఐదు రోజుల లోపల మౌలిక వసతుల కల్పించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు.సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ మీటింగ్ హాల్ నందు జిల్లా కోపరేటివ్ డెవలప్మెంట్ కమిటీ ఆధ్వర్యంలో గోడౌన్లను వినియోగంలోకి తీసుకురావడానికి చర్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ విద్యాధరి, జిల్లా సహకార అధికారి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూచిత్తూరు జిల్లాలో ఎం పి ఎఫ్ సి గోదాముల మొదటి దశలో మంజూరు చేయబడిన 40 గోదాముల్లో, ఇప్పటివరకు 27 గోదాముల నిర్మాణం పూర్తయింది. మిగిలిన 13 గోదాముల్లో, 4 గోదాములు నిర్మాణంలో ఉన్నాయని,9 గోదాములకు ఇంకా పనులు ప్రారంభం కాలేదు, వివిధ కారణాల వల్ల10 గోదాములకు రవాణా వాహనాల రాకపోకలకు రహదారి అభివృద్ధి లేదా విస్తరణ అవసరమని,పూర్తయిన 27 గోదాములన్నింటికీ నీరు మరియు విద్యుత్ సౌకర్యము ఐదు రోజు లోపల పూర్తిచేయడంజరుగుతుందని తెలిపారు. పంటలు సాగును బట్టి రైతు సేవ కేంద్రాలలో ఎరువుల అందుబాటులో ఉంచడం జరుగుతుంది, జిల్లాలోని సహకార సంఘాల ద్వారా పెట్రోల్ బంకులు, పి ఎం జన ఔషధ కేంద్రాలు ఏర్పాటు చేయడానికి చర్యలు చేపట్టాలని తెలిపారు. చిత్తూరు, జీడి నెల్లూరు, పలమనేర్, చౌటుగుంట ఏరియా ఆసుపత్రులలో ఈ కేంద్రాలు ఏర్పాటు చేయడానికి చేపట్టడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




### రాష్ట్రంలో లేదు చేనేతల సాయం

# కుటమి ప్రభుత్వంలో చేనేతలకు మొండిచేయి

**జగనన్న ప్రభుత్వంలో చేనేతలకు చేయూతలకు పెద్ద పీట**

**వైఎస్ఆర్సిపి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్**

రాయచోటి జులై 14 మనం న్యూస్:ఈరోజు అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ గారిని కలిసి చేనేత కార్మిక నాయకులు చేనేత సమస్యలపై మెమరాండం అందించడం జరిగినది అలాగే చేనేత జౌళి శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ పవన్ కుమార్ రెడ్డి గారిని కూడా కలిసి వారికి కూడా మెమొరండం అందించడం జరిగినది చేనేత నాయకులు తో కలిసి చేనేత జిల్లా అధ్యక్షులు శీలం రమేష్ చేనేత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోడం నాగభూషణం తో కలిసి వైఎస్ఆర్సిపి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్ జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేందర్ గారికి వివరిస్తూ కూటమి ప్రభుత్వం అధికారంలో రావడానికి చేనేతలపై వరాలు జల్లు కురిపించి ఓట్లు దండుకొని 14 నెలలు గడిచిన ఇంతవరకు చింతాకంతా సాయం చేయని కూటమి ప్రభుత్వం చేనేతలకు 100 యూనిట్లు ఉచిత విద్యుత్ చెప్పారు 100 యూనిట్లు కరెంటు బిల్లు రాగానే పూర్తి డబ్బులు కట్టించుకుంటున్నారు 99 యూనిట్లకే పరిమితం చేశారు కూటమిలో చేనేతలకు పెద్ద మోసం జగనన్న ప్రభుత్వంలో చేనేతలకు ఏడాదికి 24 వేల రూపాయలు ఇస్తా ఉన్నారు అలాగే 24 వేల రూపాయలు ఇస్తు 100 యూనిట్లు కరెంటు ఇస్తారేమో అని చేనేతలు మోసపోయి ఓటు వేసినందుకు ఈరోజుకు ఏడాదికి 24 వేల రూపాయలు మోసపోయారు 99 యూనిట్లు కేవలం నెలకోయ 500 రూపాయలు అవుతుంది ఆ విధంగా ఏడాదికి 12,000 అవుతుంది మిగతా 12 వేల రూపాయలు మోసపోయారు కూటమి ప్రభుత్వం చేనేతలకు సాయం చేయకపోయేగా ముందు ప్రభుత్వంలో ఇస్తున్న దాన్ని కోత పెట్టి ఈరోజు చేనేతల కడుపు కొట్టారు అయ్యా కూటమి నాయకులారా చేనేతల కష్టాలు తెలుసుకొని చేనేతలకు మరింత చేయూత నివ్వాలని చెబుతున్నాము ఏడాదికి 30 వేల రూపాయలు ఇచ్చి అలాగే చేనేతలపై జిఎస్టి పూర్తిగా రద్దు చేయాలి 200 యూనిట్లు ఉచిత విద్యుత్ అందించాలి 45 ఏళ్లకే పింఛన్ ఇచ్చి ఆరోగ్యశ్రీ బీమా కల్పించి ఎప్పుడు అమలు పరుస్తారు ముద్రా రుణాలు బ్యాంకు లింకు చేయకన్నా డైరెక్ట్ గా చేనేత కార్మికుని అందించాలి అలాగే మరో 5 లక్షలు వరకు జీరో వడ్డీతో రుణాలు అందించాలి పతి గవర్నమెంట్ ఉద్యోగి ప్రైవేటు ఉద్యోగస్తులు అందరూ చేనేత వస్త్రాలను ధరించాలి అలాగే గవర్నమెంట్ స్కూల్లో ఇస్తున్న స్కూల్ యూనిఫాం చేనేత వస్త్రాలతోనే తయారు చేసిన వస్త్రాలు అందించాలి ఎలక్ట్రానిక్ జాకార్డులో అందించాలి చేనేతలకు గృహాలు మంజూరు చేయాలి రాష్ట్ర ఆప్కో చైర్మన్ డైరెక్టర్లను త్వరగా భర్తీ చేయాలి కూటమి ప్రభుత్వం చేనేతలకు సాయం అందించి ఆదుకోవాలి చేనేతలు ప్రభుత్వ సహాయం అందక అప్పులు చేసి తీర్చలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు ఇవన్నీ కూడా కూటమి ప్రభుత్వం గమనించి ప్రభుత్వ సాయం అందించి చేనేత వృత్తులను ప్రోత్సహించాలి అని చేనేత నాయకులు కోరడమైనది ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు తబ్బాళ్ళపల్లి నియోజకవర్గ చేనేత అధ్యక్షులు జి వెంకటేశ్వర్ రెడ్డి చేనేత నాయకులు అనంత మునిశేఖర్ వీరబల్లి మండలం చేనేత అధ్యక్షులు మోడం మదనమోహన్ గుండ్లపల్లి శ్రీనివాసులు.సిబ్యాల బాలాజీ పురం శివయ్య పలువురు చేనేత నాయకులు పాల్గొన్నారు



### మామిడికాయల లారీ బోల్తా పడిన ప్రమాద ఘటనా స్థలాన్ని

# పరిశీలించిన జిల్లా ఎస్.పి శ్రీ వి.విద్యాసాగర్ నాయుడు ఐ.పి.ఎస్

పుల్లంపేట జులై 14 మనం న్యూస్: అన్నమయ్య జిల్లా పుల్లంపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని రెడ్డిపల్లె చెరువు గట్టు మీద నుండి ఆదివారం రాత్రి మామిడికాయల లారీ బోల్తా పడిన ప్రమాద ఘటనా స్థలాన్ని జిల్లా ఎస్.పి శ్రీ వి.విద్యాసాగర్ నాయుడు ఐ.పి.ఎస్ పరిశీలించారు ఈ ప్రమాదంలో లారీ పై నున్న 21 మందిలో 9 మంది కూలీలు మృతిచెందారు 12 మందికి గాయాలు అయ్యాయి విషయం తెలుసుకున్న వెంటనే ఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదం జరిగిన తీరును మరియు అందుకు కారణాలను నిశితంగా పరిశీలించారు ప్రమాద ఘటనపై జిల్లా ఎస్.పి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు అధిక లోడు లారీ పైన కూలీలను ఎక్కించుకోవడం ఓవర్ స్పీడ్ తో వెళ్లడం వల్ల ప్రమాదం జరిగిందని పోలీసు అధికారులు జిల్లా ఎస్.పి వివరించారు. జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ మామిడికాయల లారీ బోల్తా పడి 9 మంది కూలీలు మరణించిన దురదృష్టకర సంఘటన పట్ల నేను తీవ్ర దిగ్భ్రాంతిని బాధను వ్యక్తం చేస్తున్నాను ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆశిస్తున్నానుసంఘటన స్థలాన్ని నిశితంగా పరిశీలించాము ఈ ప్రమాదానికి గల కారణాలను సమగ్రంగా దర్యాప్తు చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నాముప్రజలందరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని వాహనదారులు అతివేగం నిర్లక్ష్యం లేకుండా జాగ్రత్తగా నడపాలని విజ్ఞప్తి చేస్తున్నాను కూలీలను తరలిస్తున్న సమయంలో యజమానులు గానీ సంబంధిత వ్యక్తులు గానీ లోడు ఉన్న వాహనాల మీద కూర్చోబెట్టరాదని పలు జాగ్రత్తలు తీసుకోవాలని నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు అధికలోడుతో వెళుతున్న వాహనాలపై కూలీలను వాహనాల మీద తరలిస్తున్న వారిపై అధిక వేగంతో వెళుతున్న వాహన డ్రైవర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆదేశించారు ఇలాంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవడం మనందరి బాధ్యత మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నానన్నారు

జిల్లా ఎస్.పి వెంట జిల్లా అదనపు ఎస్పీ శ్రీ.యం.వెంకటాద్రి రాజంపేట ఏఎస్పీ శ్రీ .మనోజ్ రామనాథ్ హెగ్డే ఐపీఎస్ రాజంపేట పట్టణ సీఐ రాజా రైల్వే కోడూరు రూరల్ సీఐ వెంకటేశ్వర్లు మన్నూరు సీఐ కులాయప్ప పుల్లంపేట ఎస్ఐ శివకుమార్ ఓబులవారిపల్లి ఎస్ఐ మహేష్ పోలీసు సిబ్బంది ఉన్నారు.



# పాముపోడ తెగులు నియంత్రణకు బేయర్

నెల్లూరు జిల్లా జూలై 14 మనం న్యూస్ : వ్యవసాయం, జీవ శాస్త్ర రంగాలలో కీలక సామర్థ్యాలు కలిగిన ప్రపంచ సంస్థ బేయర్, వరి సాగులో పాముపోడ తెగులు నుంచి అన్ని మొక్కల భాగాలకు రక్షణ కల్పించడానికి శిలీంద్ర సంహారిణిని ఫెలుజిత్‌ను రూపొందించినట్టు బేయర్ క్రాప్ సైన్స్ విభాగం క్లస్టర్ కమర్షియల్ లీడ్ మోహన్ బాబు తెలిపారు. ఈ ఉత్పత్తి జూలై నెల నుంచి దేశంలోని వరి పండించే రాష్ట్రాలన్నింటిలో అందుబాటులో ఉంటుందన్నారు.

తెగుళ్లు, వ్యాధుల నుంచి పెరుగుతున్న సవాళ్లతో వ్యవసాయ రంగం పోరాడవలసి వస్తున్న పరిస్థితుల్లో.. నేలలో ఉద్భవించే ఈ నిరంతర వ్యాధిని రైతులు ఎదుర్కొనే విధానాన్ని మార్చడానికి పెన్ఫ్లూఫెన్, టెబుకోనజోల్‌లను కలిపిన ప్రత్యేకమైన ఫార్ములాతో సిద్ధంగా ఉందని తెలిపారు. దీనిని వినియోగిస్తే దాని ద్వంద్వ చర్య ద్వారా దేహం అంతటా పాముపోడ తెగులు పెరుగుదలను సమర్థవంతంగా నిరోధిస్తుందన్నారు. రైతులకు పంట దిగుబడి నాణ్యతను పెంచే నమ్మకమైన పరిష్కారాన్ని అందిస్తుందన్నారు.

ప్రస్తుత మార్కెట్ ప్రమాణాల కంటే రెండు రెట్లు ఎక్కువ ఉండే ఉన్నతమైన సామర్థ్యాన్ని ఒక్క బేయర్ ఫెలుజిత్ స్ప్రే అందిస్తుందన్నారు. రైతులు అనేక రకాలను వినియోగించాల్సిన అవసరం, భారం లేకుండా సమర్థవంతమైన వ్యాధి నియంత్రణను సాధించవచ్చునని చెప్పారు. రైతులకు అత్యంత ప్రభావవంతమైన పరిష్కారం ఫెలుజిత్ కల్పిస్తుందని, ఇది వారి వ్యవసాయ పద్ధతులను క్రమబద్ధీకరిస్తూనే పోడ తెగులుపై అద్భుతమైన నియంత్రణను అందిస్తుందన్నారు. ఫెలుజిత్ యూఎస్పీ దాని ద్వంద్వ క్రియ ఫార్ములాలో ఉంది, పోడ తెగులు కు కారణమయ్యే ప్రధాన

## “సీఎం సహాయ నిధి చెక్కును అందజేసిన పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్.. “

బంగారు పాల్యం జూలై 14 మనం న్యూస్: పూతలపట్టు నియోజకవర్గం, బంగారుపాళ్యం మండలం, నల్లగాంపల్లె గ్రామానికి చెందిన జ్యోతీశ్వర్ రావుకి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ గారు అందజేశారు. సోమవారం చిత్తూరు లక్ష్మీనగర్ కాలనీలోని ఎమ్మెల్యే మురళీమోహన్ గారి కార్యాలయంలో నల్లగాంపల్లె గ్రామానికి చెందిన లబ్ధిదారుడు జ్యోతీశ్వర్ రావుకి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన రూ. 2,00109 చెక్కును ఎమ్మెల్యే మురళీమోహన్ గారు అందజేశారు. సీఎం సహాయ నిధి చెక్కు అందుకున్న లబ్ధిదారుడు సీఎం గారికి, ఎమ్మెల్యే గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బంగారుపాళ్యం మండల అధ్యక్షులు ఎన్.పి.ధరణీ నాయుడు తదితరులు పాల్గొన్నారు.



## పూతలపట్టు. ఈసీ పల్లె సింగల్ విండో అధ్యక్షులుగా జగన్నాథం. ఇంద్రసేన నాయుడు

**అధ్యక్షులను సన్మానించిన ఎమ్మెల్యే మురళీమోహన్**

పూతలపట్టు జూలై 14 (మనంన్యూస్,): పూతలపట్టు. ఈసీ పల్లె సింగల్ విండో అధ్యక్షులుగా ఎమ్మెల్యే మురళీమోహన్ అధ్యక్షతన ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పూతలపట్టు సింగల్ విండో అధ్యక్షులుగా వావిల్ తోట జగన్నాథం. ఈసీ సింగల్ గా అధ్యక్షులుగా అధ్యక్షులుగా ఈసీ పల్లికి చెందిన ఇంద్రసేన నాయుడిని ఎన్నుకున్నారు. పూతలపట్టు ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే సింగల్ విండో అధ్యక్షులను రంగ సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జరగబోయే సర్పంచి ఎంపిటిసి ఎన్నికల్లో ఎన్నుకోవాలి అన్నారు. ప్రతి ఒక్కరు కష్టపడాలని తెలిపారు. పార్టీకి కష్టపడిన వారికి గుర్తింపు ఎమ్మెల్యే తెలిపారు. వావిల్ తోట గంగారపు గోపి ఆధ్వర్యంలో వావిల్ తోట నుండి చిత్తూరు వరకు భారీ ర్యాలీగా వచ్చారు. పూతలపట్టు. ఐరాల అధ్యక్షులు దొరబాబు చౌదరి. హరిబాబు నాయుడు. మాజీ కన్వీనర్లు చంద్రమౌళి. రామచంద్ర నాయుడు. హిమగిరి నాయుడు. నాయకులు చంద్రబాబు. నాగరాజు నాయుడు.దేవేందర్ రెడ్డి. వేణు. కృష్ణమూర్తి. రెడ్డప్ప నాయుడు. రవి నాయుడు. దేవరాజుల నాయుడు. రామ్మూర్తి నాయు. వినాయకం. బాబు. ప్రభాకర్. ప్రకాష్ నాయుడు. గుణశేఖర్ రెడ్డి.దాము. తదితరులు పాల్గొన్నారు



## అంతర్రాష్ట్ర దొంగ అరెస్టు

కుప్పం జూలై 14 మనం న్యూస్: కుప్పం మునిసిపాలిటి కి సంబంధించిడి.ఎస్.పి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో. డి.ఎస్.పి పార్థసారథి మాట్లాడుతూ. ఆంధ్ర తమిళనాడు రాష్ట్రాలో దొంగతనాలకు పాల్పడ్డ తమిళనాడు రాష్ట్రం తిరుపత్తూర్ కు చెందిన అంతరాష్ట్ర దొంగ శక్తి వేలును గుడిపల్లి పోలీసులు అరెస్టు చేసినట్లు తెలిపారు.గుడిపల్లి, రామకుప్పం రాళ్ళబుదుగురు పోలీస్ స్టేషన్ల పరిధిలో నిందితుడిపై 5 కేసులు నమోదయినట్టు తెలిపారు..అంతరాష్ట్ర దొంగ శక్తివేల్ దొంగతనం చేసిన 5 తులాల బంగారు కిలో వెండి రికవరీ చేసినట్లు తెలిపారు. దొంగను పట్టుకున్న పోలీస్ సిబ్బందికి రివార్డులను డిఎస్పీ పార్థసారథి అందించారు.



## ప్రభుత్వ పాఠశాల బాలికలకు న్యాయ అవగాహన సదస్సు

**పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ మరియు లీగల్ మహిళా కన్వీనర్ రేవతి కి సన్మానం**



తిరుపతి జూలై 14 మనం న్యూస్ : ప్రభుత్వ పాఠశాల బాలికలకు న్యాయ అవగాహన సదస్సు ను తిరుపతి చిన్న బజారు వీధిలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణంలో సోమవారం లీగల్ లిటరసీ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ మరియు లీగల్ మహిళా కన్వీనర్ రేవతి కి సన్మానించ్చారు. ఈ క్యాంపులో సీనియర్ న్యాయవాది మనోజ్ కుమార్ చట్టాలు స్త్రీల పట్ల దాడులు వాటి నివారణ ఉపాయాలు చట్టాల ద్వారా పరిరక్షణ అన్న అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. మరో న్యాయవాది మల్లీశ్వరి గురించి చక్కగా వివరించడం జరిగింది. పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ మరియు లీగల్ మహిళా కన్వీనర్ రేవతి మాట్లాడుతూ నిర్భయ అభయ చట్టాలని అర్థం చేసుకోవాలని సూచించారు.ఎన్సిసి ఉపాధ్యాయురాలు భారతి మాట్లాడుతూ ఈనాడు సమాజంలో నిలపట్ల జరుగుతున్న లైంగిక దాడులను వివక్షతను ప్రతి ఒక్కరు అర్థం చేసుకోవాలని సూచించారు. మల్లీశ్వరి మాట్లాడుతూ ఈనాటి ఆడపిల్లలు తల్లి తప్ప మిగిలిన వారి వద్ద చొరవ చనువు చూపడం మంచిది కాదని తెలియజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుని విజయ, సుకుమారి ఇతర ఉపాధ్యాయులు సుజాత శైలజ మొదలవారు పాల్గొన్నారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు పాఠశాల చుట్టుపక్కల వీధుల్లో చట్టాల అవగాహన స్త్రీల పట్ల వివక్ష లేకుండా చూడడం బాధ్యతలు వారి ద్వారా తెలియజేశారు.

## తుమ్ముకుప్పం దళిత వాడ లో దళితుడిపై కత్తితో దాడి వ్యక్తి కి తీవ్ర రక్తగాయం.

బంగారుపాలెం జూలై 14 మనం న్యూస్. బంగారుపాలెం మండలం తుమ్మ కుప్పం దళిత వాడలో గ్రామంలో నివాసం ఉన్న కె. రామ్ విలాస్ పాశ్వాన్ వయస్సు 28 సంవత్సరాలు తండ్రి. కె.బాబు వృత్తి వ్యవసాయం. ఇతను తన గ్రామ సమీపంలో వ్యవసాయ పొలంలో వరి నారు పోసి ఉండగా వీరుపాక్షి. పురం గ్రామస్తుడు అహ్మద్ భాష అను అతను రామ్ విలాస్ అను అతని వరి నారు పైరు లో రెండు మూడు పర్యాయాలుగా మేకలను వరినారు పైరు లో వదిలి పైర నాశనం చేసినాడని రామ్ విలాస్ సదరు అహ్మద్ భాషను మందలించినాడని, ఇరువురికి నిన్నటి దినం గొడవ జరిగినదని, అది మనసులో పెట్టుకుని సోమవారం. ఉదయం 7:30 గంటలకి ఈ అహ్మద్ భాషా అతను రామ్ విలాస్ ను తుమ్మకుప్పం బస్ స్టాప్ వద్ద కత్తితో దాడి చేసి హత్య ప్రయత్నం చేసినాడని రామ్ విలాస్ కు ఎడమ కాలు ఎడమ చేయికి బలమైన రక్త గాయం అయినది. రామ్ విలాస్ ప్రస్తుతం సిఎంసి. ఛీలా పల్లి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ వున్నాడు. అహ్మద్ భాషా పై ఎస్సీ. ఎస్టి. హత్య యత్నం కేసు నమోదు. ఈ కేసును బంగారు పాల్యం ఇన్స్పెక్టర్ కేసు నమోదు చేసి బంగారు పాల్యం ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్. కత్తి శ్రీనివాసులు తెలిపారు

